క్లుప్తంగా

ఎంపీకి వినతి పత్రం అందజేత



జనగామ: జిల్లాలోని చీటకోడూరు వాగు మీద ఉన్న కల్వర్టు ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోవడంతో దాని స్థానంలో నూతన బ్రిడ్జిని నిర్మించాలని బ్రిడ్జి సాధన సమితి సభ్యులు సోమవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాధన సమితి కన్వీనర్ యాసారపు కరుణాకర్ మాట్లాడుతూ ఇక్కడ కల్వర్టు కూలిపోవడంతో పలు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దూడల సిద్ధయ్యగౌడ్, మెరుగు బాలరాజు, సలేంద్రి శ్రీనివాస్, చిక్కుడు వెంకటేష్, చిరంజీవి, కృష్ణంరాజు, పర్షరామ్, శ్రీకాంత్‌రెడ్డి, రాజుయాదవ్, కుమార్ పలువురు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన సింగిల్ విండో మాజీ చైర్మన్



తరిగొప్పుల: భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని సింగిల్ విండో మాజీ చైర్మన్ అర్జుల సుధాకర్‌రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో సబ్ పోస్టాఫీసు ఏర్పాటు చేయాల్సిందిగా ఎంపీని కోరారు. అనంతరం ఈ విషయమై చీఫ్ పోస్టు మాస్టర్ జనరల్‌కి వినతి పత్రం అందజేశారు.

అభినందనీయం



జఫర్‌గఢ్: మండల కేంద్రానికి చెందిన బాబు, అయేషాబేగం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరక్టర్లుగా ప్రమాణాస్వీకరం చేయడం అభినందనీయమని యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరక్టర్లుగా ప్రమాణాస్వీకారం చేసిన ఇల్లందుల బాబు, ఎండీ అయేషాబేగంను మండల కేంద్రంలో వారు శాలువాలతో సోమవారం ఘనంగా సత్కరించారు. తాటికాయల రాజేందర్, ఉల్లి శివరాజు, అన్నెబోయిన నాగరాజు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ అంగన్‌వాడీ టీచర్ మృతి



జ్యోతిర్మయి (ఫైల్)

పాలకుర్తి టౌన్: మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ నాంచర్ల జ్యోతిర్మయి(53) సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందింది. జ్యోతిర్మయి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతు మృతి చెందింది. మృతురాలుకి భర్త, ఇద్దరు కుమారు, కుమార్తె ఉన్నారు. అంగన్‌వాడీ టీచర్ మృతితో రాఘవపురంలో విషాదం చోటుచేసుకుంది.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు



క్షతగాత్రుడు భిక్షపతి

తరిగొప్పుల: జనగామ రూరల్ గానుగుపహాడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలకేంద్రానికి చెందిన యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సోమవారం కొత్రతండా –గానుగుపహాడ్ గ్రామాల మధ్య జనగామ, హుస్నాబాద్ రహదారిపై చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తరిగొప్పుల మండలకేంద్రానికి చెందిన గాగిళ్ల భిక్షపతి వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్రవాహనంపై జనగామకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో గానుగుపహాడ్ స్టేజి వద్ద ముందు ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుకనుంచి ఢీకొట్టాడు. దీంతో భిక్షపతికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

కాజీపేట అర్బన్ : హనుమకొండ జిల్లా పర్యటనకు సోమవారం విచ్చేసిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేయాలని, పాత పెన్షన్ పునరుద్ధరించాలని, ఇన్‌కంట్యాక్స్ పరిధిని ఉద్యోగులకు పెంచాలని వినతిలో పేర్కొన్నారు.

ప్రమాదకరంగా మలుపులు

- ఆదమరిస్తే అంతే సంగతులు
- ఆందోళన చెందుతున్న ప్రజలు



కొత్తపల్లిలో ప్రమాదకరంగా ఉన్న మలుపు



ఇరువైపులా పెరిగిన చెట్లతో మీదికొండ రోడ్డు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్లు మలుపుల వద్ద ప్రమాదకరంగా ఉండగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానంగా మండలంలోని కొత్తపల్లి నుంచి తాటికొండ, జిట్టిగూడెం, నర్మెట రోడ్డు, కొత్తపల్లి నుంచి మీదికొండ, రఘునాథపల్లికి వెళ్లేరోడ్లు, ఇప్పగూడెం నుంచి అక్కపెల్లిగూడెం, రంగరాయగూడెం, కోమటిగూడెం వెళ్లే రోడ్లు మలుపుల వద్ద ప్రమాదకరంగా ఉన్నాయి. దానికి తోడు ప్రస్తుత వర్షాకాలంలో రోడ్డు పక్కన ఉన్న చెట్ల కొమ్మలు ఏపుగా పెరగడంతో మలుపుల వద్ద ఎదురుగా వస్తు న్న వాహనాలు కనిపించే పరిస్థితి లేకుండా అయింది. దాంతో ఆయా రోడ్లపై గతంలో పలు రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. ఈ రోడ్ల వెంబడి అనునిత్యం ఆటోలు, కార్లు, ద్విచక్రవాహనాల్లో ప్రజలు ప్రయాణిస్తుంటారు. అసలే ఎప్పుడో ఏళ్ల క్రితం వేసిన బీటీ రోడ్లు, దానికి తోడు రోడ్డు పక్కన దట్టంగా, ఏపుగా పెరిగిన చెట్లతో ప్ర మాదకరంగా మారాయి. దాంతో ఈ రోడ్డు వెంట వెళ్లాలంటే ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు.

చీకటి సమయంలో ప్రమాదకరం

ఆయా రోడ్లపై రాత్రి వేళల్లో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. సాయంత్రం, రాత్రి సమయంలో వ్యవసాయ బావుల వద్దకు సైకిళ్లు, ద్విచక్రవాహనాలపై, కాలినడకన బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సి వస్తుంది. గతంలో వ్యవసాయ బావుల వద్దకు వెళ్తూ పలువురు రోడ్డు ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. ఆయా రోడ్లపై మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయని, రోడ్డు పక్కన దట్టంగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండగా ప్రజలు ప్రమాదాలకు గురికావాల్సి వస్తోంది. కనీసం ఉపాధి హామీ పథకంలోనైనా రోడ్ల పక్కన ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే పనులు చేయించి, మలుపుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

పంచాయతీ కార్మికులకు సత్కారం



జీపీ సిబ్బందిని సత్కరిస్తున్న గ్రామ పెద్దలు

రఘునాథపల్లి: మండలంలోని ఫతేషాపూర్ గ్రామంలో విశేష సేవలు అందజేస్తున్న పంచాయతీ కార్మికులను సోమవారం గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు చింత సమ్మయ్య ఇటీవల జిల్లా కలెక్టర్‌తో ఉత్తమ పంచాయతీ కార్మికుడి అవార్డు అందుకున్న సందర్భంగా ఆయనను ప్రత్యేకంగా సన్మానించారు. అవార్డు గ్రహీత సమ్మయ్యతో పాటు గడ్డం గట్టయ్య, ఉప్పోజు దామోదర్, గడ్డం ఎల్లమ్మలను శాలువాలు, పూలదండలతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు. కార్యక్రమంలో పయ్యావుల రఘుపతి, చింత మహేష్, తూడి ప్రసాద్, గడ్డం నవీన్, యామంకి కొమురెల్లి, నామాల నాగరాజు, గంగపురం ఉప్పలయ్య, కారోబార్ తూడి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

'దళితులకు స్వేచ్ఛ కల్పించాలి'



మాట్లాడుతున్న ఫ్రాంక్లిన్ సుధాకర్

స్టేషన్‌ఘన్‌పూర్: దళితులకు మత సంకెళ్లు రద్దు చేస్తూ స్వేచ్ఛను కల్పించాలని సామాజిక వేత్త ఫ్రాంక్లిన్ సుధాకర్ అన్నారు. ఆర్ఎఫ్‌డీ(రిలీజియస్ ఫ్రీడమ్ ఫర్ దళిత్స్) ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో సోమవారం మండల పాస్టర్ల సమావేశం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు కె.దేవవరం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1950 ఆగస్టు 10న రాష్ట్రపతి జారీ చేసిన ఆర్డర్ రాజ్యాంగంలోని మౌలిక లక్ష్యాలకు విరుద్ధంగా ఉందని, ప్రాథమిక హక్కులను హరించిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజుల్లో చేసిన ఈ తప్పిదంతో నేటికి దళితులు రాజ్యాంగ ఫలాలను పొందలేక పోతున్నారన్నారు. హిందూ మతం కాకుండా ఇతర మతాలను అనుసరించే దళితులను షెడ్యూల్ట్ కులంగా గుర్తించరాదని సదరు ఆర్డర్‌లో పేర్కొనడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. 1950లో తీసుకువచ్చిన ఆర్డర్‌ను వెంటనే రద్దు చేయాలని, దళితులకు మత స్వేచ్ఛ కల్పించాలని, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ప్రాతినిధ్యం పెంచాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాస్టర్ ఎన్.టిక్నా, యం.బాలస్వామి, కె.ఫిలిప్, బి.సహోదర్, కె.ఆనందం, కె.థామస్, సీహెచ్.తిమోతి, ప్రభురాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీసత్య స్కానింగ్ సెంటర్ ప్రారంభం



శ్రీసత్య స్కానింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ చామల, పక్కన డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి

జనగామ: జనగామ పట్టణం గణేశ్ స్ట్రీట్ అన్విత హాస్పిటల్ ఎదురుగా మాజీ మున్సిపల్ చైర్మన్ వేమెళ్ల సత్యనా రాయణరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సత్య స్కానింగ్ సెంటర్‌ను డీసీసీ అధ్యక్షుడు, జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో కలిసి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి, ఎక్కడకో వెళ్లకుండా సొంత ఊరిలో సేవచేయాలనే సంకల్పంతో డాక్టర్ వి.అనూష స్కానింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. టీపీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్ యాదవ్, డాక్టర్ రాజమౌళి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, పజ్జూరి జయహరి, జనగామ వీరేందర్‌రెడ్డి, సుంకరి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు అనివార్యం



మేడ నగేష్‌ను అరెస్టు చేసిన పోలీసులు

దేవరుప్పుల: శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా పోలీసు సిబ్బంది విధులకు ఆటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు అనివార్యమని ఎస్సై ఊర సృజన్‌కుమార్ హెచ్చరించారు. ఈ నెల మండలంలోని సింగరాజుపల్లి గ్రామం నుంచి 12వ తేదీ రాత్రి 10 గంటలకు పాలడుగు నవనీత అనే మహిళ డయల్100కు కాల్ చేశారు. ఈ విషయమై ఆరా తీసేందుకు సత్వరమే పోలీస్ కానిస్టేబుల్ ఎండీ.మసూద్ అక్కడికి వెళ్లగా అక్కడ జరుగుతున్నటువంటి గొడవ గురించి చుట్టుపక్కల వారిని విచారణ చేస్తున్న క్రమంలో మేడ నగేశ్ అనే వ్యక్తి పోలీసు విధులను ఆటంకపరుస్తూ దుర్భాషలతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ విషయమై మసూద్ ఫిర్యాదు మేరకు నగేశ్‌పై కేసు నమోదు చేసి సోమవారం అరెస్టు చేసి జనగామ కోర్టులో హాజరుపర్చారు. స్నేహపూర్వకంగా వ్యవహరిస్తున్న పోలీసు సిబ్బందిపై ఇలాంటి సంఘటనలకు ఎవరూ పాల్పడినా కఠిన చర్యలు ఉంటాయని పునరుద్ఘాటించారు. ఎస్సై వెంట ఏఎస్సై సదానందం తదితరులు ఉన్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి

జఫర్‌గఢ్: ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో రూ.2లక్షల వరకు రైతుల రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పంట రుణాలను పూర్తి స్థాయిలో మాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయడం దారుణమన్నారు. కాగా, ఈ నెల 26న సీపీఎం మండల మహాసభను మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభకు పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నారని పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. నాయకులు కాట సుధాకర్, గుండెబోయిన రాజు, యాతం సమ్మయ్య, వడ్లకొండ సుధాకర్, నల్లతీగల శ్రీను, ఎస్‌కే క్యాబ్‌ల్, ఎండి షబాన పాల్గొన్నారు.

ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు



వైద్య పరీక్షలు చేస్తున్న సూపరింటెండెంట్ శ్రీనివాస్, వైద్యులు

బచ్చన్నపేట: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై నిర్లక్ష్యంగా ఉండొద్దని, ఏదైనా సమస్య వస్తే సమీపంలోని వైద్యులకు చూపించుకోవాలని మండల కేంద్రంలోని సీహెచ్‌సీ ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ సూచించారు. సోమవారం ఆస్పత్రిలో ఆరోగ్య మేళా కార్యక్రమాన్ని ప్రత్యేక వైద్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యవిధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు ప్రతి నెల రెండో శనివారం ఆరోగ్యమేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పలు అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ప్రత్యేక చికిత్సలు కూడా అందించడం జరుగుతుందన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆరోగ్య మేళాను వినియోగించుకోవాలన్నారు. ఇందుకోసం ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో స్త్రీ వైద్యనిపుణులు ఆదిలక్ష్మి, నేత్ర వైద్య నిపుణులు అరుణ, సృజన, సిద్ధిసుదర్శన్‌రెడ్డి, ఫార్మసిస్ట్ బొడ్డు శ్రీనివాస్, స్టాఫ్ నర్సులు జయశ్రీ, జ్యోతి, కవిత , సిబ్బంది శ్వేత, లలిత తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

లింగాలఘణపురం: మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఖాళీగా ఉన్న నైట్‌వాచ్‌మెన్ (ఉమెన్) కాంట్రాక్టు పోస్టుకు ఈ నెల 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ కోరారు. పదో తరగతి ఉత్తీర్ణులై న వారు దరఖాస్తు చేసుకోవాలని, నెలకు రూ.9,750 వేతనం అందజేయడం జరుగుతుందని, ఆసక్తి గల మహిళలు దరఖాస్తు చేసుకోవాలని వివరాలకు 8179985886, 6281793098ను సంప్రదించాలని కోరారు.

తాటికొండలో పోలీసు కళాజాతా



కళాజాతాలో కళాబృందం బాధ్యులు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండ గ్రామంలో జాగృతి పోలీస్ కళాబృందం వారిచే కళాజాతా కార్యక్రమాన్ని సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా కళాబృందం బాధ్యులు మూఢ నమ్మకాలు, సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్, ఆన్‌లైన్ మోసాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీఐ జి.వేణు మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు అధికం అవుతున్నాయని, మొబైల్ ఫోన్లలో అనవసర లింక్‌లు, అపరిచిత వ్యక్తుల మెస్సేజ్‌లు ఓపెన్‌చేయవద్దన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత విషయాలు పంచుకోవద్దని, ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. గంజాయి, డ్రగ్స్ తదితర మాదకద్రవ్యాల వినియోగంతో యువత చేతులారా జీవితాలను నాశనం చేసుకోవద్దని, సమాజంలో మంచి వ్యక్తులుగా వ్యవహరించాలన్నారు. మూఢ నమ్మకాలను విశ్వసించవద్దని, కులమతాల పట్టింపులు వద్దని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్, కానిస్టేబుల్స్ కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

చిల్పూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2010–11బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. నాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు జలేందర్‌రెడ్డి, శైలజారెడ్డి, పద్మజ, విజయలక్ష్మి, విజేందర్‌రెడ్డిలను సన్మానించారు. జంగిటి సౌమ్య, సట్ల శ్రావణి, బోడ సాంబరాజు, గాదె శేఖర్, అజయ్, వెంకటరమణ, భాస్కర్, రమేష్, ప్రవళిక, రాధిక పాల్గొన్నారు. కార్యక్రమానికి ప్రస్తుత హెచ్‌ఎం తాళ్లపల్లి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షత వహించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

వరంగల్: రాష్ట్రంలోని విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్‌బీ రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ల విడుదలపై గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గత మూడేళ్లుగా వేల కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్‌మెంట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండడంతో డిగ్రీ, పీజీ విద్యార్థులు చదువులు పూర్తయినా సర్టిఫికెట్లు తీసుకోవడంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు లెక్చరర్లకు జీతాలు ఇవ్వలేక, అద్దె భవనాలకు కిరాయిలు కట్టలేక తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆయా యూనివర్సిటీల పరిధిలో ఉన్నటు వంటి డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు నిరవధిక బంద్‌కు పిలుపు ఇచ్చినందున విద్యార్థులు తీవ్ర ఆందోళనలకు గురువుతున్నారని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడంతో పాటు పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని ఆయన కోరారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



స్టేషన్‌ఘన్‌పూర్: ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు



తరిగొప్పుల: ఆర్థికసాయం అందజేస్తున్న నవ యువత అసోసియేషన్ సభ్యులు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తానేదార్‌పల్లికి చెందిన ఆకుల శ్రీనివాస్ ఇటీవల మృతిచెందగా మృతుడి కుమారుడు అజయ్ స్నేహితులు తమవంతుగా రూ.9వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మేరకు తానేదార్‌పల్లిలో మృతుడి కుమారుడికి సోమవారం ఆర్థికసాయం అందించారు. ముందుగా శ్రీనివాస్ చిత్రపటం వద్ద పూలు వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. కార్యక్రమంలో గాదె నవీన్, కుంభం మధు, మాతంగి సునీల్, బండ రవికిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అక్కరాజుపల్లిలో..

తరిగొప్పుల: మండలంలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన గొలుసులు రాములు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. కాగా, బాధిత కుటుంబసభ్యులను నవ యువత అసోసియేషన్ సభ్యులు సోమవారం పరామర్శించి రూ.5 వేల సాయం అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు మిండ్లాపురం కరుణాకర్, గడ్డి విజయ్, బొమ్మెన సంపత్, ఉదయ్, ప్రవీణ్, చరణ్, హరీశ్ ఉన్నారు.



చిల్పూరు: సాయం అందజేస్తున్న సంఘం సభ్యులు

డ్రైవర్ కుటుంబానికి..

చిల్పూరు: మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన జక్కుల కొమురయ్య ఇటీవల మృతి చెందాడు. స్వతహాగా అతను లారీ డ్రైవర్ కావడంతో సోమవారం సాయిరాం లారీ ఓనర్ల సంఘం సభ్యులు బాధిత కుటుంబానికి భరోసాగా రూ. 10,700 లు అందజేశారు. లారీ ఓనర్ల సంఘం అధ్యక్షుడు జక్కుల రాజశేఖర్, సభ్యులు వంగపండ్ల రాజు, సింగి సతీష్, కన్నెబోయిన అశోక్, రాజేష్, శ్యామ్, దిలీప్, రాపోలు రాజు, శివరాత్రి రాజు,రంజిత్, తిరుపతి, గణపతి, నరేష్‌తోపాటు తదితరులు ఉన్నారు.

తగ్గించిన కమీషన్‌పై ఎల్ఐసీ ఏజెంట్ల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న ఎల్ఐసీ ఏజెంట్లు

వరంగల్: ఇన్సూరెన్స్ రెగ్యులేటరి అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఐఆర్‌డీఏఐ) ప్రీమియం ధరలు పెంచడం, ఏజెంట్ల కమీషన్ తగ్గించడం దారుణమని దీంతో ఏజెంట్లు పెద్ద మొత్తంలో నష్టపోతున్నారని ఎల్ఐసీ ఏజెంట్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పబ్బా రాజాశ్రీనివాస్‌రావు అన్నారు. ములుగురోడ్ సమీపంలోని ఎల్ఐసీ కార్యాలయం ముందు భోజన విరామ సమయంలో భారతీయ బీమా సంస్థ పెంచిన ప్రీమియం ధరలకు, తగ్గించిన కమీషన్‌లకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి అశోక్, ముఖ్య నాయకులు రాజిరెడ్డి, రవీందర్‌రావు, యాకయ్య, కుమారస్వామి, శ్రీను, తిరుపతి, సురేందర్, కోటేశ్వరరావు, రమేశ్, భిక్షపతి, రవిబాబు, శ్రావణ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా మృతి సమాజానికి తీరని లోటు

విద్యారణ్యపురి: ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్, కవి, రచయిత, సామాజిక హక్కుల కార్యకర్త సాయిబాబా మృతి సమాజానికి తీరనిలోటు అని దివ్యాంగ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు బిల్ల మహేందర్, తెలంగాణా రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు పొట్లపెల్లి శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం హనుమకొండ అదాలత్ సెంటర్‌లోని కాళోజీ విగ్రహం వద్ద దివ్యాంగుల ఉపాధ్యాయుల సంఘం, తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో కవులు ,రచయితలు, దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయులు సాయిబాబాకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అసమానతలు రూపుమాపేందుకు, జీవితాంతం పోరాడిన మానవతావాది ప్రొఫెసర్ సాయిబాబా అని అన్నారు. 90శాతం దివ్యాంగుడైన సాయిబాబాపై ఉపాచట్టంను ప్రయోగించి పలు ఆరోపణలతో 2014 నుంచి దీర్ఘ కాలంగా జైలులోనే నిర్బంధించారని చివరికి నిర్దోశిగా విడులయ్యాక అనారోగ్యంతో మరణించారని ఇది బాధాకరమన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.